క్లుప్తంగా

బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలి

జనగామ రూరల్: బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు అన్నారు. శనివారం పాఠశాలకు రాకుండా బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్ సుందరి, సీఆర్పీలు హరిత, దీన, మణి పాల్గొన్నారు.

సీఎంను విమర్శించే హక్కు కేటీఆర్‌కు లేదు

● కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సతీశ్

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజాపాలన సాగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఎంతమాత్రం లేదని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీశ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తూ కేటీఆర్ వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు పలు హామీలు చేసి దగా చేసిన వారు ప్రస్తుతం ప్రజాపాలన సాగిస్తున్న వారిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ప్రజా సమస్యలు పట్టని వారు ప్రస్తుతం ప్రజా సమస్యలపై మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ నాయకులు షేక్ జానీ, మామిండ్ల శ్రీనివాస్, నక్క పాపయ్య, నీల రాములు, కొండ వేణు, మహేష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

రఘునాథపల్లి: మండలంలోని కోడూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని శనివారం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి విన్నవించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబుతో కలిసి హనుమకొండలో శ్రీహరిని కలిసి వినతి పత్రం అందజేశారు. కోడూర్ నుంచి చీటూర్‌కు బీటీ రోడ్డు, బ్రిడ్జి మంజూరుతో పాటు ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి మార్చిలోపు చీటూరు బీటీ రోడ్డు మంజూరి, గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తానని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ జోగు గట్టయ్య, గొరిగ భాస్కర్, దాసరి నర్సింహ, మదన్‌మోహన్, అంజయ్య, పరుశరాములు, కృష్ణ ఉన్నారు.

నియామకం

తరిగొప్పుల: కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన బ్యాంగి శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియమాక పత్రాన్ని శివకుమార్‌కు శనివారం అందజేశారు. మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, మంద చంద్రయ్య, పండుగ కనుకయ్య ఉన్నారు.

బీవీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్: భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడిగా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన ఏషబోయిన రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ స్థల పరిశీలన

బచ్చన్నపేట: మండల కేంద్రంలో భూమి పూజ చేసిన ఇందిరమ్మ మోడల్‌హౌజ్ నిర్మాణ స్థలాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నారని తెలిపారు. నల్లనాగుల వెంకటాచారి, మట్టి బాలరాజు, ఎద్దు హరికృష్ణ, ఎల్లయ్య, నర్సింగారావు, బాల్‌రాజు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు నివాళి



లింగాలఘణపురం/రఘునాథపల్లి/జఫర్‌గఢ్: లింగాలఘణపురం, జఫర్‌గఢ్, రఘునాథపల్లి మండల కేంద్రాల్లో టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతిని ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు వృకోదర్‌రెడ్డి, బొక్క రాంచంద్రయ్య, కుమార్, సీహెచ్ సోమ నర్సయ్య, కలకోట రమేశ్, మొట్టక ఎల్లయ్య, శేఖర్, జాయ బుచ్చయ్య, నీలం స్వామి, అబ్బసాయిలు, కామిడి రాజశేఖర్, లింగాల అనిల్, ప్రభాకర్, అక్షిత్, ఎడ్ల మల్లేశం, ఎండీ జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య ఉన్నారు.

మూడేళ్లుగా ఎదురుచూపులు

● రిజర్వాయర్ నిర్మాణంతో దారి లేక రైతులు, గీతకార్మికుల అవస్థలు
● వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి
● పట్టించుకోని పాలకులు

జఫర్‌గఢ్: ఉప్పుగల్లు రిజర్వాయర్ నిర్మాణం వల్ల సాగునీరు అందడం ఏమోకాని రైతులు, గీత వృత్తిదారులకు ఇబ్బందిగా మారింది. రిజర్వాయర్ నిర్మాణంతో రైతులు తమ పొలాల వద్దకు, గీతా వృత్తిదారులు తాటి చెట్లు ఎక్కేందుకు వెళ్లాలంటే కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. మూడేళ్లుగా అవస్థలు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వాగుపై బ్రిడ్జి నిర్మిస్తారోనని ఎదురుచూస్తున్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామ శివారులో చౌడు చెరువును ఆనుకొని 915



ఉప్పుగల్లు రిజర్వాయర్ నిర్మాణంతో కుచించుకుపోయిన రైతులు వెళ్లే బాట

ఎకరాల్లో 0.35 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను నిర్మించారు. రిజర్వాయర్ పూర్తయి మూడేళ్లవుతున్నా ఇప్పటి వరకూ పంటలకు చుక్క నీరు అందకపోవడంతో పాటు రైతులు పొలాల వద్దకు వెళ్లే దారి కూడా లేకుండా పోయింది. దారి మధ్యలో ఆకేరు వాగు ఉండడంతో అందులో నుంచి వెళ్లే పరిస్థితి లేదు. రిజర్వాయర్ నిర్మించక ముందు ఇదే రహదారి గుండా రాకపోకలు సాగించారు.

దూరాభారం

నిత్యం రైతులు వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లాల్సి ఉండడంతో సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రఘునాథ్‌పల్లి గ్రామం మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. వీరితో పాటు కల్లుగీసేందుకు గీతకార్మికులు సైతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మరి కొంత మంది రైతుల భూములు రిజర్వాయర్ పై భాగంలో ఉండడం వల్ల వారు నష్కల్ గ్రామ శివారు మీదుగా మోకాళ్ల లోతు నీటిలోంచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సమస్యను మూడేళ్లుగా పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు బ్రిడ్జిని నిర్మించి తమ కష్టాలను తొలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రిజర్వాయర్‌తో దారి లేకుండా పోయింది

రిజర్వాయర్ నిర్మాణం వల్లే రైతులు, గీతా కార్మికులకు దారి లేకుండా పోయింది. రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే రఘునాథ్‌పల్లి గ్రామం మీదుగా 10 కిలోమీటర్ల దూరం నుంచి వెళ్తున్నారు. ఇప్పటికైనా ఆకేరు వాగుపై బ్రిడ్జిని నిర్మించి ఇబ్బందులు తొలిగించాలి.



– కొరుకొప్పుల లోకేష్, గీత కార్మికుడు

ఎవరూ పట్టించుకోవడం లేదు

రిజర్వాయర్‌తో పాటు బ్రిడ్జిని నిర్మిస్తే బాగుండేది. దారి లేకపోవడంతో రైతులు, గీతకార్మికులు మూడేళ్లుగా వ్యవసాయ బోరు బావుల వద్దకు రఘునాథ్‌పల్లి గ్రామం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు.



– దొంరి వెంకటేశ్వర్లు, ఉప్పుగల్లు

కాల్వలో రైస్‌మిల్లు వ్యర్థాల తొలగింపు

● పిట్టలోనిగూడెంను సందర్శించిన డీఈ

లింగాలఘణపురం: అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధాన కాల్వ నుంచి 16 ఎల్ తూములో నుంచి మండల కేంద్రంలోని పాత చెరువులోనికి చేరే కాల్వలో రైస్‌మిల్లు వ్యర్థాలను మిల్లు యాజమాన్యం తొలగించారు. కాల్వను తహసీల్దార్ రవీందర్ పరిశీలించి మిల్లు యజమానికి చెప్పడంతో తక్షణమే కాల్వలో ఉన్న వ్యర్థాలన్నింటికి తొలగించి శుభ్రం చేశారు. ఈ నెల 13న కాల్వలోనికి రైస్‌మిల్లు వ్యర్థాలు అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ స్పందించి మిల్లు యజమానికి ఆదేశాలు ఇవ్వడంతో వ్యర్థాలన్ని తొలగించడంతో రైతులు సంతోషిస్తున్నారు. అదేవిధంగా ఈ నెల 16న పిట్టలోనిగూడెంలో తాగు

సాక్షి ఎఫెక్ట్..



వ్యర్థాలు తొలగించాక కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

నీటికి తిప్పలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యానాయక్ గూడెంను సందర్శించి తాగునీటి సమస్యను తెలుసుకున్నారు. ఇక నుంచి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా చేస్తామని చెప్పారు. ఆయనతో పాటు మిషన్ భగీరథ మండల ఇన్‌చార్జ్ అరుణ్ ఉన్నారు.

క్రీడలపై ఆసక్తి చూపాలి

జఫర్‌గఢ్: యువత క్రీడలపై ఆసక్తి చూపాలని మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ అన్నారు. బజ్జూరి మణికాంత్ ఆధ్వర్యాన మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ లీగ్ మ్యాచ్‌లను వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యంతోపాటు మానసికోల్లాసం లభిస్తుందన్నారు. మణికాంత్ తన తండ్రి స్మారకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ మోహన్‌రావు, ముజిబ్, శివరాజు, చందర్ పాల్గొన్నారు.

మంద కృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు కిశోర్



జనగామ రూరల్: మంద కృష్ణమాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ హెచ్చరించారు. మంద కృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ ప్రకటనలు చేసిన రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్, బొట్ల మహేష్, గువ్వల రవి, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు నగేష్, గద్దం సోమరాజు, వంశీ, ముక్క నర్సింగరావు, కట్ట ప్రశాంత్, గద్దం ఆనందం, ఎల్లస్వామి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

● ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్మించనున్న మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని చెప్పారు. రైతులకు రూ.2 లక్షలపైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయడంతోపాటు 'రైతు భరోసా' సాయం తొందరగా అందించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి పెద్ద మొత్తంలో స్థానాలు గెలుచుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, హౌసింగ్ ఈఈ మాతృనాయక్, డీఈ బజరంగ్ లాల్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, నాయకులు ఇర్రి రమణారెడ్డి, నూకల బాల్‌రెడ్డి, నల్లనాగుల వెంకటాచారి, విద్యానాథ్, చెంద్రారెడ్డి, గంగం సతీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణంరాజు, నరేందర్, పాల్గొన్నారు.

అన్ని చెరువులకు గోదావరి జలాలు

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు

రఘునాథపల్లి: మండలంలోని అన్ని చెరువులు, కుంటలకు గోదావరి జలాలు అందించేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నాడని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. కాల్వల పూడిక తీత, చెరువులకు గోదావరి జలాలు వెళ్లేలా ప్రణాళికలు తయారు చేయాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం రాంబాబు పార్టీ నాయకులు, రైతులతో కలిసి గ్రామాల్లోని కాల్వలను పరిశీలించారు. ఇబ్రహీంపూర్ శివారులో మెయిన్ కెనాల్ నుంచి పారకం కాలువ గుండా వృథాగా పోతున్న నీటిని పరిశీలించారు. వృథాగా పోతున్న నీటిని అరికట్టేందుకు తగు చర్యలు



కాల్వలను పరిశీలిస్తున్న రాంబాబు, నాయకులు

తీసుకుంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు లోనె శ్రవణ్, గూడెల్లి సురేష్, వడ్లకొండ శివప్రసాద్, పూజారి మదన్‌మోహన్, కాసర్ల లక్ష్మయ్య, మోర్తాల ప్రభాకర్, చింత నరేష్ , ఎండీ యాకుబ్, మేడిపల్లి నరేశ్, మాటూరి పోశెట్టి ఉన్నారు.

కల్యాణం కమనీయం

చిల్పూరు: చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం భక్తజన సందోహం మధ్య గోవింద నామస్మరణతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ వైభవంగా స్వామివారి వారకల్యాణం నిర్వహించారు. ఆలయ ఈఓ బాగం లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి ఆధ్వర్యంలో ఉడుగుల స్కైల్యాబ్-సబిత, బొమ్మ రమేశ్-తిరుపతమ్మలు భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో సంగోజు మోహనాచారి-శంకరలక్ష్మి, గుళ్లపల్లి శ్రీనివాస్-భవాని దంపతులతో పాటు జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మోహన్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, వసంత, స్వరూప, మహేష్, శేఖర్, కృష్ణ, హరిశంకర్, రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యసేవలు



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

సూపరింటెండెంట్ శ్రీనివాస్

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని కమ్యునిటీ, ప్రైమరీ ప్రభుత్వ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని సూపరింటెండెంట్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ముగ్గురు గర్భిణులకు ప్రసవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి పరిధిలో తొమ్మిది సబ్ సెంటర్లు ఉన్నాయని, వాటిలో నెలకు ఒక ప్రసవం చేయాలని సూచించామన్నారు. అందుకోసం ఆశ వర్కర్లను ఆయా గ్రామాల్లోని గర్భిణులకు ప్రభుత్వ ఆస్పత్రిలో అందించే మెరుగైన వైద్య సేవలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. మండల వైద్యాధికారి సృజన, వైద్యులు క్రాంతి స్వరూప్, అరుణ, దీప్తి, ఆదిలక్ష్మి, సిద్దిసుదర్శన్‌రెడ్డి, ఫార్మాసిస్ట్ బొడ్డు శ్రీనివాస్, లలిత, శ్వేత సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని లక్కపల్లి శంకర్ ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, శనివారం బాధిత కుటుంబాన్ని మేస్త్రీ సంఘం పరామర్శించి రూ.9,300 సాయం అందజేసింది. అధ్యక్షుడు ప్యాట నరేశ్, ఉపాధ్యక్షుడు జాగిళ్లపురం ఉప్పలయ్య, కార్యదర్శి గట్టగల్ల సురేశ్, రాములు, బంగారి, గౌస్ తదితరులు ఉన్నారు.

తమ్మడపల్లిలో..

బచ్చన్నపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పయ్యావుల రాజును నాయకులు, మాజీ ఉప సర్పంచ్ మట్టి బాల్‌రాజు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వెంకటాచారి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పరామర్శ

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి(ఐ)లో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రడపాక యాదగిరి మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరకాల మిత్రుడు యాదగిరి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మాజీ సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు, డానియల్, అయోధ్య తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

జఫర్‌గఢ్: రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్ తెలిపారు. మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిధుల ద్వారా మంజూరైన రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ శివయ్య, విజయ్‌కుమార్, కొంరయ్య, సాయిలు, నాగరాజు, నాగేష్, ఎల్లయ్య, రాజు, యాదగిరి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల
● హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్

జనగామ రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి.. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతి కుమారిలతో కలిసి సంక్షేమ పథకాలపై మాట్లాడారు. కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈనెల 21నుండి జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రైతు భరోసా పథకానికి సంబంధించి వ్యవసాయానికి యోగ్యం కాని భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలని, వ్యవసాయ అధికారులు, తహసీల్దార్లు సమన్వయంతో పని చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అర్హులకు మంజూరు చేస్తామని, దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామ సభలో చర్చిస్తామని చెప్పారు. కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో సర్వే జరుగుతున్నదని చెప్పారు. వీసీలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు

అర్హుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచాలి

● అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

రఘునాథపల్లి: నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియను శనివారం పరిశీలించిన ఆయన.. కుటుంబాల ఆదాయం, ఆస్తులు, పొలాలు తదితర సమగ్ర వివరాలు నమోదు చేయాలన్నారు. అర్హులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. అనంతరం ఖిలాషాపూర్ బాలుర వసతి గృహం, అశ్వరావుపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు. అమ్మఆదర్శ పాఠశాల పనులు సత్వరమే పూర్తి చేయాలని పీఆర్ అధికారులను ఆదేశించారు. పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, డీఎస్సీడీఓ విక్రమ్, మండల ప్రత్యేకాధికారి రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ మోహిన్నీస్‌ముజ్జబ, ఎంపీడీఓ శ్రీనివాస్ ఉన్నారు.



రఘునాథపల్లి: సర్వే వివరాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

సర్వే వేగవంతం చేయాలి : డీఏఓ

బచ్చన్నపేట : సంక్షేమ పథకాల ఎంపిక సర్వే వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ అన్నారు. గోపాల్‌నగర్‌లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఎంఆర్‌ఐ శ్రీనివాస్‌రావు ఉన్నారు.

సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి: ఆర్డీఓ

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్: సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. ఆయా పథకాలకు సంబంధించి స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలంలోని తిమ్మంపేటలో చేపట్టిన సర్వేను ఆర్డీఓ శనివారం పరిశీలించారు. ఆయన వెంట అధికారులు, తహసీల్దార్లు ఉన్నారు.

అర్హులకే రైతు భరోసా వర్తించేందుకు చర్యలు

దేవరుప్పుల: క్షేత్రస్థాయిలో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి అర్హులకు రైతు భరోసా పథకం వర్తింపజేసేందుకు పారదర్శకంగా చర్యలు చేపడుతున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ సీహెచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని కామారెడ్డిగూడెం, సింగరాజుపల్లి తదితర గ్రామాల్లో రైతు భరోసా పథకం లబ్ధిదారుల ఎంపికలో భాగంగా సాగుకు యోగ్యం కాని భూముల సేకరణ సర్వేను ఆయన పరిశీలించారు. వ్యవసాయ శాఖ పాలకుర్తి ఏడీఏ పరశురామ్‌నాయక్, ఆర్ఐ రాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఏఈఓ సాగర్, రవీందర్, ఇప్ప పృథ్వీరెడ్డి, గ్రామ కార్యదర్శి మధుకర్ ఉన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ను విమర్శించడం శ్రీహరికి ఫ్యాషన్

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కాంగ్రెస్‌పార్టీ కామెర్లు వచ్చాయని, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు, కవితలను విమర్శించడం ఆయనకు ఫ్యాషన్‌గా మారిందని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కడియం శ్రీహరి పలుమార్లు కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, నోటికి ఎంతవస్తే అంతమాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్న మొన్నటి వరకు బీఆర్‌ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ జపం చేస్తున్నారని, గతంలో ఎన్నడూ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యని కడియం ప్రస్తుతం గ్లోబెల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను దగా చేస్తున్నారన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలో శ్రీహరి చేసింది ఏమీ లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, నాయకులు కనకం గణేష్, ఆకుల కుమార్, తాటికొండ సురేష్, చల్లా చందర్‌రెడ్డి, మాచర్ల రఘురాములు, గుండె మల్లేష్, కమలేష్, గోవిందు అశోక్, చింత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వెంకటేశ్వరపల్లెలో..

చిల్పూరు: వెంకటేశ్వరపల్లె బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల గోపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. యాదగిరి, దివాకర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, మాదవరెడ్డి, రజనీకాంత్, అశోక్, రవీందర్, ప్రవీణ్ ఉన్నారు.

గుడుంబా విక్రయాలకు పాల్పడితే చర్యలు



కొడకండ్ల: గుడుంబా తయారు చేసినా, విక్రయాలకు పాల్పడినా చట్టరీత్యా కఠిన చర్యలు, కేసులు తప్పవని ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. శనివారం గుమ్ములబండ తండాలో ఎక్సైజు, సివిల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 250 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 10 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకుని ఆరుగురిపై కేసులు నమోదు చేయడంతో పాటు ముగ్గురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ చెప్పారు. ఎక్సైజ్, సివిల్ ఎస్సైలు పద్మ, చింత రాజు, ఏఎస్సై కత్తి రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

తరిగొప్పుల మండలంలో..

తరిగొప్పుల: ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అంకుషాపూర్, బొత్తలపర్రె, బోజ్యాతండా, వాచ్యాతండాలలో గుడుంబా తయారు స్థావరాలపై దాడులు నిర్వహించారు. బొత్తలపర్రె గ్రామానికి చెందిన భూక్య కమల, భూక్య లచ్చమ్మతో పాటు అంకుషాపూర్ గ్రామానికి చెందిన ముడావత్ లక్ష్మణ్ వద్ద 6 లీటర్ల నాటుసారా, 5 కిలోల పటిక స్వాధీనం చేసుకోవడం జరిగిందని అబ్కారీ సీఐ భాస్కర్ రావు తెలిపారు. అదేవిధంగా 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామన్నారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడులలో ఎస్సై నరేష్, సిబ్బంది మహ్మద్ యాకూబ్, శ్రీనివాస్, సలీం, దస్తగిరి పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

జఫర్‌గఢ్: ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహాసభల వాల్‌పోస్టర్లను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శోభ, మండల కమిటీ సభ్యులు ఎస్కే ఎక్బాల్, నల్లతీగల శ్రీను, ఎర్ర రవి, నీరటి సారయ్య, వెంకటేష్, సమ్మయ్య, యాదయ్య, ముజాహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పంచడం లేదని ఆత్మహత్యాయత్నం

కొడకండ్ల: భూమి పంచడం లేదని మనస్థాపంతో రంగాపురం గ్రామానికి చెందిన వల్లారి యాదగిరి(38) శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగే ముందు అతను రాసిన లేఖ ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. యాదగిరి తల్లి లక్ష్మి చిన్నతనంలో మృతి చెందడంతో తండ్రి సురేశ్ 29 ఏళ్ల క్రితం సోమలక్ష్మిని రెండో వివాహం చేసుకున్నాడు. ఆ సమయంలో 3.10 ఎకరాల భూమి ఉండగా 2007లో మరో 3.34 ఎకరాల భూమిని సురేశ్ కొనుగోలు చేశాడు. మొత్తం ఏడు ఎకరాల భూమిలో సగం భూమిని పినతల్లి పేరుపై తండ్రి సురేశ్ పట్టా చేశాడు. రెండో భార్యకు పుట్టిన కుమార్తెపై కూడా ఎకరం భూమిని రిజిస్టర్ చేయడంతో పాటు విద్యుత్ శాఖలో లైన్‌మన్‌గా పనిచేసి రిటైర్మెంట్ సమయంలో వచ్చిన డబ్బును కూడా తనకివ్వకుండా వారే తీసుకున్నారు. ఆస్తి పంచివ్వాలంటూ ఎన్నిసార్లు ప్రాధేయపడినా ఇవ్వకుండా తనను చంపేందుకు ప్రయత్నించడంతో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకొంటున్నానని, తన చావుకు తండ్రి సురేశ్‌తో పాటు అతని రెండో భార్య, కుమారుడు, కుమార్తెతో పాటు గ్రామానికి చెందిన ముగ్గురు పెద్ద మనుషులు కూడా కారణమని అతడు లేఖలో పేర్కొన్నాడు. పురుగుల మందు తాగిన యాదగిరిని కుటుంబసభ్యులు తొర్రూరుకు తరలించగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.